పత్రికా ప్రకటన-1 రంపచోడవరం సెప్టెంబరు 4, 2019.

పోలవరం నిర్వాసిత కుటుంబాల వారిని తమ స్వంత కుటుంబంలో భాగస్తులుగా భావించి శాఖల సమన్వయంతో పునరావాసం, ఇతర ప్యాకేజీలను అందిస్తూ ప్రస్తుత, భవిష్యత్తు తరాల జీవనోపాది భద్రతలకు అత్యంత శ్రద్దను కనబరచి శక్తివంతమైన, మానవీయమైన ,స్దిరత్వాన్ని అందించాలని జిల్లా కలెక్టరు డి మరళీదర్ రెడ్డి అధికారులను అదేశించారు. బుధవారం ఆయన స్దానిక ఐటిడిఏ కార్యాలయంలో మొదటి ప్రాదాన్యతగా పునరావాస కాలనీల నిర్మాణం, నిర్వాసిత గ్రామాలలో ఫీసా గ్రామసభల ఏర్పాటు, రెండవ ప్రాధాన్యతగా పునరావాస కాలనీలకు తరలింపు అంశాలు, ఆర్ఆర్ ప్యాకేజీ, అందించడం వంటి అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులు ఎన్నోఏళ్లుగా నివాసముంటున్న గ్రామాలను స్వచ్ఛందంగా వదులుకొని ముందుకు వస్తున్నారంటే దేశ, రాష్ట్ర ప్రయోజనాల గురించి వారి త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తించి ఆమోదయోగ్యమైన ప్యాకేజీని అందించి ఆదుకోవాల్సిన భాద్యత అందిరిపై వుందన్నారు. సానుభూతితో నిర్వాసితుల సమస్యలను నిబంధనలు చట్టపరిదికి లోబడి పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రానున్న మార్చినాటికి కాలనీల నిర్మాణాలు పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా 17 కాలనీలకు దశలవారీ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలవారిని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తూ నిర్వాసిత కుటుంబాలకు ఇవ్వాల్సిన ప్యాకేజీ అంతా నిర్వాసిత కుటుంబాలు వారు కాలనీలకు తరలివేళ్లే రోజున అందించి నిర్వాసిత కుటుంబాలను మంచిగా ఆదుకోవాలని సూచించారు. యుద్దప్రాతికన కాలనీల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీ ఇళ్లు ఎంత అవసరమో వాటికి ఎమినిటీస్ కూడా అంతే అవసరమన్నారు. మొదటి ప్రాదాన్యత గ్రామాలలో ముందుగా నిర్వాసితుల జాబితాలు ప్రదర్శించడం జరిగిందని జాబితాలో సవరణలపై అందిన పిర్యాదులు పరిష్కారానికై ఈనెల 16 వతేదీనుంచి ఫీసాకమిటి గ్రామసభలు, శాంతభద్రతలతో నిర్వహించి కమీటి ఆధ్వర్యంలో పూర్తిగా విచారించి తుది నిర్వాసిత జాబితాలు రూపొందించాలని ఆదేశించారు. నిర్వాసితుల అభీష్టానికి అనుగుణంగా కాలనీ గృహాలు, భూమికి భూమిని అందించి వారి జీవనోపాధులు పెంపుదలకు అన్నిరకాలు శాఖల సమన్వయంతొ తోడ్పాటునందించాలన్నారు. గిరిజనేతర నిర్వాసితులందరికి కృష్ణునిపాలెం కాలనీలో గృహాలు అందించడం జరుగుతుందన్నారు. భూసేకరణ ప్రక్రియలో కావాల్సిన దానికంటే 10 శాతము అదనంగా భూములు సేకరించాలని ఆదేశించారు. కటాఫ్ తేదీనాటికి 18 నిండిన లబ్దిదారులుకు ప్యాకేజీని అందించామని కాని ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండి వున్న వారి జాబితాలను రూపొందించి నిర్వాపితులు అభీష్టానికి అనుగుణంగా ప్యాకేజీ మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందన్నారు. సర్వేలు నిర్వహణ కొరకు గతంలో దేవీపట్నంమండలంలో పనిచేసిన విఆరోఓలను డిప్యూటేషన్‌పై నియమిస్తే సులభతరంగా వుంటుందని ఐటిడిఎ పి.ఓ నిషాంత్‌కుమార్ జిల్లా కలెక్టరు వారికి సూచించగా అదేవిధంగా చేయాలని ఆదేశించారు. ముంపులో కొల్పోయిన స్టక్చర్లు అన్నింటికి విలువలు కట్టి అందించాలన్నారు. కాలనీలు పూర్తిన వెంటనే నిర్వాసిత కుటుంబాలవారిందర్ని తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గృహం మేమే నిర్మించుకుంటామనే వారు నిర్దేశిత డిజైన్‌లో నిర్మించుకుంటే దశలవారీ పెట్టుబడి నిదులు అదిదిస్తామన్నారు. రెండవ ప్రాదాన్యత గ్రామాలలో ఎంతమంది నిర్వాసితులు తరలివేళ్లారు, ఇంకా ఎంతమంది స్దానికంగా వున్నారనే అంశాలపై సమీక్షించి మిగిలిన వారిని తరలించేందుకు నిర్వాసితులకు నచ్చజెప్పి తరలించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్యాకేజీ మంజూరు కొరకు నకిలీ దృవపత్రాలు సమర్పించి మోసాలకు పాల్పడివారిపై గట్టి నిఘా ఉంచాలని అటువంటి వారిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి

అవసరమైన కఠినచర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించారు. అవసరమైతే నిర్వాసితులకు నిపుణుల చేత కౌన్సిలింగ్ నిర్వహించి పునరావాస కాలనీలకు తరలించాలన్నారు. నిర్వాసిత సమస్యలను సానుభూతితో పరిష్కరించాలన్నారు. కార్యాచరణ పాయింట్లు అన్నింటిపూ పూర్తి అవగాహన కల్పించుకొని నిర్దేశిత సమయంలో లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. పాత పాక్కేజీ పొందిన వారి అభీష్టానికి అనుగుణంగా అదనపు ప్యాకేజీ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. చాలా స్పష్టతతో సమీక్ష నిర్వహించామని మంచి ఫీడ్బ్యాక్ లబించిందని ఇదే తరహాలో అర్దవంతమైన సమీక్షలు తాను జిల్లా జాయెంట్ కలెక్టరు నిర్వహించి పునరావాసం, రీసెటిల్మెంటు విషయంలో మరింతగా ప్రగతిని సాధించడానికి ప్రతిఒక్కరూ పూర్తి సమస్వయం వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు జి లక్ష్మిశ, ఆన్డిఓ బిజ శ్రీనివాసరావు, స్పెషల్ కలెక్టరు మురళీ, ఎస్.డి సిలు విద్యాసాగర్ జవహర్లాల్, సుగుణకుమారి, మనోరంజన్, మనోరమ, సుదారాణి గృహ నిర్మాణ సంస్ద పదక సంచాలకులు జి.వి ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు. పోటోలు -14